సాక్షి డైరెక్టర్ పీవీకే ప్రసాద్‌కు పితృవియోగం


మాధవరావు (ఫైల్)

మంగళగిరి: సాక్షి దినపత్రిక డైరెక్టర్ పీవీకే ప్రసాద్ తండ్రి పాలడుగు మాధవరావు (92) శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరు జిల్లా మంగళగిరిలోని కొండపనేని టౌన్‌షిప్ లోగల కుమారుని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఈయన స్వగ్రామం కృష్ణాజిల్లా ముస్తాబాద. పశ్చిమగోదావరి జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకులో కార్యదర్శిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. మాధవరావు భార్య హైమావతి 2019లో కాలం చేశారు. ఆయనకు ఓ కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శనివారం మంగళగిరిలో పాలడుగు అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

డెల్టాకు 4522 క్యూసెక్కులు

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శుక్రవారం 4522 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 60 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1012 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 580 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 213 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 360 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 2001 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

జయసిద్ధి కోసమే రాజశ్యామల యాగం

బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ


రాజశ్యామల యాగం నిర్వహిస్తున్న అంబటి మురళీకృష్ణ

చేబ్రోలు: రాజ శ్యామలాంబిక నామస్మరణతో పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో బజరంగ్ ఫౌండేషన్ చేపట్టిన రాజశ్యామల యాగంతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో మామిళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యాగశాల ఆవరణలో రాజశ్యామల యాగం మూడో రోజు శుక్రవారం పూర్ణాహుతి సహితంగా నిర్వహించారు. అమృతవాహిని రాజశ్యామల యాగంతో లోక కళ్యాణం జనులందరికీ జయసిద్ధి, విజయ ప్రాప్తి, యాగ పుణ్యఫలాన్ని అమ్మవారి చరిత్రను భక్తజనులకు శ్రీకాళహస్తి వేద పండితులు వివరించారు. క్షేమంకరి శుభకరి అభయ ప్రదా యిని విజయప్రదాయినిగా రాజశ్యామలాదేవి కొలువుదీరి భక్తులకు కొంగు బంగారమై లోక కల్యాణాన్ని చేకూర్చుతుందని శ్రీకాళహస్తి వేద పండితులు వివరించారు. గ్రామ దేవత మామిళ్లపల్లి పెద్దేటమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. సర్వమంగళ స్వరూపిణి రాజశ్యామలాదేవి మూర్తి మంగళప్రదంగా అద్భుతమైన రీతిలో పుష్పమాలలతో, దివ్యాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. యుగయుగాలుగా, తరతరాలుగా కొనసాగు తున్న సనాతన ధర్మానికి, ధార్మిక పరంపరకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ బజరంగ్ బృందం యాగశాల ఆవరణను అరటి పిలకలు, పుష్పమాలలతో చేసిన దివ్యాలంకరణ దేదీప్యమానమైంది. మంగళ వాయిద్యాలు నడుమ, వేద వేదమంత్రాల సహితంగా జరిగిన రాజశ్యామల యాగం మామిళ్ళపల్లి గ్రామ ప్రజలలో గొప్ప దివ్య అనుభూతిని, భక్తిపారవశ్యాన్ని నింపింది. గత మూడు రోజులుగా రాజశ్యామల యాగంలోని వివిధ దశలను, హోమాలను విశేష పూజలను బజరంగ్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ చేతులమీదుగా జరిపించా రు. లోక కల్యాణర్థం చేపట్టిన ఈ రాజశ్యామల యాగఫలాలు యావత్ ప్రజానీ కానికి సిద్ధించి, ప్రజలంతా అమ్మవారి చల్లని దీవెనలతో సుఖ సంతోషాలతో వరిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

సీఎం వైఎస్ జగన్ పాలనకు విజయోస్తు

అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు మద్దతుగా బజరంగ్ చేపట్టిన జగన్నామ సంక్షేమ సంవత్సరంలో రాజశ్యామల యాగాన్ని నిర్వహించటం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి స్ఫూర్తిదాయక పరిపాలనలో ఈ రాష్ట్రం పురోగతి బాటలో పయనించాలని అంబటి మురళీకృష్ణ ఆకాంక్షించారు. పవిత్ర రాజశ్యామల యాగ పుణ్యఫలాన్ని అమ్మవారి చరిత్రను భక్తజనులకు శ్రీకాళహస్తి వేద పండితులు వివరించారు. యాగం సత్ఫలితాలతో జనులకు జయసిద్ధి తప్పక లభిస్తుందని కష్టాల నుంచి విముక్తి లభించి గొప్ప విజయా లను నమోదు చేయగలుగుతారన్నారు. అమ్మవారి చల్లని చూపు అమృత వాహినిల ప్రసరించి రాజ్యంలోని ప్రతిబిడ్డ సంతోషంగా ఉండేలా ఆశీర్వదిస్తుందని తెలిపారు. అమ్మవారి దివ్య చరిత్రను భక్తులందరికీ అర్థమయ్యేలా అద్భుత రీతిలో పండితులు వివరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను పసుపు కుంకుమలను తాంబూలాన్ని భక్తులకు ప్రసాదంగా బజరంగ్ అందజేసింది.

రసవత్తరంగా ఖో-ఖో పోటీలు

ఫైనల్స్‌కు చేరుకున్న 12 జట్లు


అండర్ -19 బాలికల విభాగంలో తలపడుతున్న ఏపీ కృష్ణాజిల్లా వర్సెస్ కర్ణాటక తుంకూర్ జేఎన్‌వీ విద్యార్థినులు

చిలకలూరిపేటటౌన్/యడ్లపాడు: మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం సందడి నెలకొంది. ప్రాంతీయస్థాయి ఖో-ఖో పోటీలకు 471 మంది క్రీడాకారులు హాజరయ్యారు. అండర్ -14, అండర్-17, అండర్ -19 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలను నిర్వహిస్తున్నారు. గురువారం ప్రారంభమైన ఈ పోటీలు రెండో రోజు కూడా రసవత్తరంగా సాగాయి. క్రీడాకారులు ఎవరికీ వారే విజయం సాధించాలనే కసితో హోరాహోరాగా తలపడ్డారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు సైతం పోటీలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్‌లు మద్దిరాల జేఎన్‌వీ ప్రిన్సిపాల్ ఎస్.నరసింహారావు, కృష్ణా జిల్లా జేఎన్‌వీ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు విజేతల వివరాలు వెల్లడించారు.

రెండోరోజు విజేతలైన జట్లు

మూడు విభాగాల్లోనూ ఒక్కొక్క విభాగంలో బాలురు, బాలికలకు వేర్వేరుగా శుక్రవారం రాత్రికి మొత్తం 12 జట్లు పోటీల్లో తలపడ్డాయి.

అండర్ -14 బాలికల విభాగంలో... వైనాడు జట్టుపై కర్ణాటక తుంకూరు జట్టు విజయం సాధించింది.

అండర్ -17 బాలుర విభాగంలో... ఏపీలోని కృష్ణా జిల్లాపై కర్నూలు జిల్లా జట్టు విజయం సాధించింది. చిత్రదుర్గపై కర్నూలు, తుంకూరుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్టు విజయం సాధించాయి.

బాలికల విభాగంలో.. వైనాడుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్టు విజయం కైవసం చేసుకుంది. **అండర్ -19 బాలికల విభాగంలో..** వైనాడుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్టు, మహబూబ్‌నగర్‌పై కర్నూల్ జట్టు, కాల్‌బర్గిపై కృష్ణాజిల్లా, చిత్రదుర్గపై తుంకూర్ జిల్లాజట్టు విజయం సాధించాయి. **బాలుర విభాగంలో...** చిత్రదుర్గపై తుంకూరు, కర్నూల్‌పై మహబూబ్‌నగర్, వైనాడుపై కృష్ణా, తుంకూరుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్లు గెలుపొందాయి.

ఫైనల్స్‌కు చేరుకున్న జట్లు ఇవే...

అండర్ -14 బాలికల విభాగంలో... కాల్‌బర్గి వర్సెస్ తుంకూరు. బాలుర విభాగంలో.. కర్నూలు వర్సెస్ కాల్‌బర్గి, అండర్ -17 బాలికల విభాగంలో.. కృష్ణా వర్సెస్ కర్నూలు, బాలుర విభాగంలో.. కర్నూలు వర్సెస్ కాల్‌బర్గి, అండర్ -19 బాలికల విభాగంలో తుంకూరు వర్సెస్ కర్నూలు, బాలుర విభాగంలో మహబూబ్‌నగర్ వర్సెస్ కాల్‌బర్గి జట్లు తలపడనున్నాయి.

కేఎల్‌యూ పరిశోధకుడికి ఐసీఎంఆర్ అవార్డు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో పరిశోధకుడిగా పనిచేస్తు న్న ఆచార్యుడు ఆచార్యుడు డాక్టర్ ఎం.జానకిరామయ్యకు కేంద్ర సంస్థ ఐసీఎంఆర్ అవార్డు లభించింది. వర్సిటీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పరిశోధన, అభివృద్ధి విభాగ్ డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్ మాట్లాడుతూ భారతదేశం ప్రతినిధిగా అమెరికాలోని హోస్టన్ నగరంలో మెథడిస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో పరిశోధన కోసం పంపినట్లు తెలిపారు. మొత్తం 25 విద్యా, వైద్య పరిశోధనా సంస్థలకు ఈ అవకాశం కల్పించగా అందులో కేఎల్‌యూ ఎంపిక కావడం హర్షణీయమన్నారు. నగదు అవార్డును అందజేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. డాక్టర్ జానకి రామయ్యను కేఎల్‌యూ చైర్మన్ కోనేరు సత్యానారాయణ, ప్రొ చాన్స్‌లర్ డాక్టర్ కేఎస్ జగన్నాధరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పరిశోధనా, అభివృద్ధి డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్ అభినందించారు.

సురక్షిత వాహనం తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్

జిల్లాలోని 11 వాహనాల ద్వారా 8476 మందికి సేవలు



నరసరావుపేట: జిల్లాలోని 11 తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్ సర్వీసుల ద్వారా గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జూలై నాటికి 8476 మంది బాలింతలను సురక్షితంగా వారి ఇళ్లకు తరలించినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.శోభారాణి వెల్లడించారు. పల్నాడు రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారన్నారు. ఈ సేవలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 500 నూతన వాహనాలు సమకూర్చగా, అందులో జిల్లాకి 11 వాహనాలను కేటాయించారన్నారు. వీటి ద్వారా హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్ (హెచ్‌ఆర్‌పీడబ్లు) సివియర్ ఎనిమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ (ఎస్ఏపీడబ్లు) వారిని ఇంటి వద్ద నుంచి ఆసుపత్రికి తీసుకువచ్చి, బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ (రక్త మార్పిడి) అయిన తర్వాత ఇంటికి చేర్చటం జరుగుతుందన్నారు. సురక్షితమైన ఆరోగ్యవంతమైన ప్రసవం జరగటానికి ఇంటి వద్ద నుంచి ఆసుపత్రికి కూడా ఉచితంగా తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ రవాణా సౌకర్యం అందిస్తున్నామన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విస్తృతంగా క్షేత్రస్థాయిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు అందరికీ తెలియపర్చాలన్నారు. హెచ్‌ఆర్‌పీడబ్లు, ఎస్ఏపీడబ్లు మహిళలు ఎవరైతే ఉన్నారో వారికి రవాణా సదుపాయం కోసం ఇంటి వద్ద నుంచి ఆసుపత్రికి, ఆస్పత్రి నుంచి ప్రసవం అనంతరం ఇంటిదగ్గరకి రావటానికి డాక్టర్ వైఎస్సార్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఈ విధంగా ప్రజలందరూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎండీహెచ్‌వో డాక్టర్ జి.శోభారాణి కోరారు.

భర్త మీద కోపంతో భార్య ...

- మనమడుని తీసుకెళ్లిన వైనం
- కేసును ఛేదించిన పోలీసులు



అదృశ్యమైన మహిళ, బాలుడుతో ఎస్ఐ నాయబ్ రసూల్

ఇంకొల్లు (చినగంజాం): అదృశ్యమైన మహిళ, బాలుడు కేసును గంటల వ్యవధిలో పోలీసులు ఛేదించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఎస్‌కే నాయబ్ రసూల్ అందించిన వివరాలు.. మండలంలోని ఇడుపులపాడు గ్రామానికి చెందిన బండారు ప్రభాకరరావు భార్య అక్కమ్మ, ఐదేళ్ల చిన్న మనమడు దీవెన్ కుమార్‌ని తీసుకుని ఈనెల 2వ తేదీ ఎటో వెళ్లిపోయింది. అదృశ్యమైన మహిళ, బాలుడి ఆచూకీ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో వారు హైదరాబాద్‌కు వెళ్లినట్లు గుర్తించారు. పోలీసులు అక్కడకు చేరుకొని 3వ తేదీ సాయంత్రం వారిని క్షేమంగా పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. పోలీసులు బండారు అక్కమ్మను విచారించగా పెద్ద కుమారుడికి ముగ్గురు మగ పిల్లలు సంతానం. వారిలో చివరి వాడైన ఐదేళ్ల దీవెన్‌కుమార్‌ను తమ వద్ద పెంచుతున్నామని చెప్పింది. అక్కమ్మ భర్త మద్యానికి అలవాటుపడి ఆమెను వేధిస్తుండేవాడు. భర్తపై విరక్తితో ఇంట్లో నుంచి వెళ్లిపోతున్న సమయంలో మనవడు దీవెన్ కుమార్ ఆమె వెంటపడ్డాడు. ఏడుస్తుండటంతో పిల్లవాడిని కూడా తీసుకొని హైదరాబాద్ వెళ్లింది. అనంతరం బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించి, అక్కమ్మకు ఆమె భర్తకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి గంటల వ్యవధిలోనే అక్కమ్మను, ఆమె మనమడు ఆచూకీ కనుగొని తీసుకుని వచ్చిన పోలీసులను ఎస్పీ జిందాల్ అభినందించారు.

పెండ్లి పిలుపులకు వెళ్తూ మృత్యుఒడిలోకి..

నార్కెట్‌పల్లి- మేదరమెట్ల నామ్ రహదారిపై ప్రమాదం



బల్లికురవ: అన్న కుమారుడి వివాహానికి బంధువులను పిలిచేందుకు బైకుపై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొనటంతో ఓ వ్యక్తి చనిపోయాడు. ఈ ఘటన శుక్రవారం నార్కెట్‌పల్లి- మేదరమెట్ల నామ్ రహదారిలోని బల్లికురవ మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు పంచాయతీలోని సుజాతనగర్ కాలనీ వద్ద చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. గుంటూరు జిల్లా వెంగళాయపాలేనికి చెందిన షేక్ రస్ హుసేన్(43) అన్న కుమారుడైన బాజీ వివాహ పిలుపులకు మరో అన్న కుమారుడు షేక్ ముజావర్ ఖాసీం సైదాను వెంట తీసుకుని బైకుపై మేదరమెట్ల వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు, బైకును ఢీ కొట్టింది. ప్రమాదంలో బైకు నడుపుతున్న హుసేన్ గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. చికిత్స అందేలోగా హుసేన్ చనిపోయాడు. ఖాసీం సైదా ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బండి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వైఎస్సార్ లైఫ్‌టైం అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

బాపట్ల అర్బన్: వైఎస్సార్ లైఫ్‌టైం అవార్డు-2023 కోసం ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె.పాల్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళలు, సామాజిక, సేవ, సైన్స్, ఇంజినీరింగ్, వ్యాపారం, వైద్యం, విద్య, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీసెస్, క్రీడలు ఇతర రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినవారు, స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవలు చేసినవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. తమ ప్రతిభను ఒక పేజీలో క్లుప్తంగా తెలియజేస్తూ ఈనెల 20వ తేదీ లోపు ఇన్‌సెంటివ్ స్కీమ్స్-జీమెయిల్.కామ్, స్కైపొలిటికల్‌యాప్.జీవోవీ.ఇన్‌కు పంపించాలని సూచించారు.

సాక్షి
బాపట్ల
శనివారం, 5, ఆగస్టు, 2023



వైద్య కళాశాల సావనీర్ ఆవిష్కరణ

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ సావనీర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు.



కృష్ణ మీనియేచర్ విగ్రహాలు

తెనాలి: సూపర్‌స్టార్ కృష్ణ మీనియేచర్ విగ్రహాలను తెనాలికి చెందిన కాటూరి శ్రీహర్ష 3డీ టెక్నాలజీతో సిద్ధం చేశారు. మహేష్‌కు వీటిని అందించనున్నట్లు చెప్పారు.

కార్మిక శాఖ డీసీగా గాయత్రి దేవి



లక్ష్మీపురం(గుంటూరువెస్ట్): ఉమ్మడి గుంటూరు జిల్లా కార్మిక శాఖ డెప్యూటీ కమిషనర్ ఎ.గాయత్రిదేవి శుక్రవారం గుంటూరు జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈమె కాకినాడ బోర్డ్ డీసీగా విధులు నిర్వర్తించారు.

న్యూస్‌రీల్

నేటితో ముగియనున్న పెన్షన్ల పంపిణీ

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ గుంటూరు జిల్లాలో చురుగ్గా సాగుతోంది. శుక్రవారం వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు పెన్షన్ నగదు అందజేశారు. గుంటూరు జిల్లాలో మంగళవారం నాటికి 98.13 శాతం పంపిణీ పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా ఈనెలలో 2,49,667 మంది లబ్ధిదారులు ఉండగా వారి కోసం ప్రభుత్వం రూ.68.59 కోట్లు కేటాయించింది. శుక్రవారం సాయంత్రానికి 2,45,005 మంది లబ్ధిదారులకు రూ.67.30 కోట్ల నగదు అందజేశారు. శనివారంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ముగియనుంది.

ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలు, ఇతర సామాజిక వర్గాల అభ్యర్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు ఉర్దూ అకాడమీ ఇన్‌చార్జి షేక్ మొహమ్మద్ రిజ్వాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై 40 సంవత్సరాల వయస్సు లోపుగల అభ్యర్థులు ఈనెల 17వతేదీ లోగా అరండల్‌పేటలోని అకాడమీ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 98856 59639 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

రేపు ఫెన్సింగ్ అండర్-19 పోటీలు

గుంటూరు వెస్ట్ (క్రీడలు): జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక బీఆర్ స్టేడియంలో అండర్-19 యువతీ యువకుల జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా కార్యదర్శి డి.అశోక్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1, 2005 తర్వాత జన్మించిన వారు అర్హులని వివరించారు. పోటీల్లో పాల్గొనే వారు జనన ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్‌కార్డు తీసుకురావాలని చెప్పారు. ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర పోటీలకు ఎంపిక చేస్తామని, వివరాలకు 92471 11266 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఖరీఫ్ సాగు ఆశాజనకం

- ధాన్యానికి కనీస మద్దతు ధర పెంపు
- జాయింట్ కలెక్టర్ రాజకుమారి

గుంటూరు వెస్ట్: రానున్న ఖరీఫ్-2023-24 రైతులకు ఆశాజనకంగా ఉంటుందని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి ఏపీ పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్ ఖరీఫ్ కొనుగోళ్లకు సంబంధించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో స్థానిక కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జేసీ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 60 వేల హెక్టార్లలో వరి సాగు చేశారని చెప్పారు. ఇప్పటికే ఖరీఫ్‌కు కావాల్సిన విత్తనాలు, పురుగు మందులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని వివరించారు. సెప్టెంబర్ మొదటి, రెండో వారాల్లో పంట చేతికొస్తుందని పేర్కొన్నారు. గత ఏడాది ఏ-గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర క్వింటాకు రూ.2,060 ఉండగా ఈసారి అది రూ.2,203కు కామన్ రకం గత ఏడాది రూ.2,040 ఉండగా అది రూ.2,183కు పెరిగిందని పేర్కొన్నారు. గతంలో ధాన్యాన్ని బ్యాంకు గ్యారంటీ ఎంత చూపిస్తే అంత సరఫరా చేశామని చెప్పారు. ఇప్పుడు సిస్టమ్ మారిందని మిల్లింగ్ కెపాసిటీ ప్రకారమే ధాన్యం తరలింపు ఉంటుందని పేర్కొన్నారు. సిబ్బంది, సాంకేతిక సహకారం కూడా రాష్ట్ర సివిల్ సప్లైస్ సంస్థ అందించనుందన్నారు. వేయింగ్ మిషన్లు, వాహనాలకు జీపీఎస్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని జేసీ రాజకుమారి వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, డీఎస్‌ఓ కోమలి పద్మ, పౌరసరఫరాల సంస్థ డీఎం జి.లక్ష్మి, ఎంఈవీ గోపాల్ పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

మంగళగిరి: నగరంలోని కొందరి యువకులకు గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రెండు కేజీల 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా పోరంకికి చెందిన ఎన్ వెంకట నాగేంద్రరెడ్డి కొంతకాలంగా నగరంలోని తనకు తెలిసిన వాళ్లకు గంజాయిని విక్రయిస్తున్నాడు. ఈ నేపథ్యంలో నగరానికి చెందిన కొందరు యువకులు ఇటీవల గంజాయిని సేవిస్తుండటంతో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి విచారించగా విక్రేత ఆచూకీ చెప్పారు. దీంతో పట్టణ పోలీసులు గురువారం విజయవాడ కృష్ణలంక వద్ద గంజాయిని విక్రయిస్తున్న వెంకట నాగేంద్రరెడ్డిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 2.300 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

పరివర్తనతో చేయూత



ఈమె డి.దమయంతి. చీరాల మండలం, కావూరివారిపాలెం. గతంలో సారా తయారీ చేస్తూ జీవనం సాగించేది. అర్ధరాత్రి కుందేరువాగు, చెట్లపొదలు, ముళ్లకంపల్లో సారా కాసేవారు. ఎంత రహస్యంగా వ్యాపారం చేసినా పోలీసులకు పట్టుబడుతుండేది. 'పరివర్తన' కింద పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. మార్పుకు అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో పాడి గేదెలను పోషించుకుంటూ వచ్చిన సొమ్ముతో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతోంది. ప్రస్తుతం సమాజంలో గౌరవంగా బతుకుతున్న అంటూ ఆమె అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

వారంతా నిరక్షరాస్యులు.. బతుకు మీద బెంగ పడిన వారు.. అంతకు మించి గూడులేని పేదలు.. కాయకష్టం చేస్తేగాని పూటగడవని అభాగ్యులు.. బతుకుదెరువు కోసం పక్కదారి పట్టిన వారే అధికం.. సారా, మద్యం తయారీని కుటీర పరిశ్రమగా ఎంచుకున్నారు.. ఎన్నో ఛీత్కారాలు ఎదుర్కొని బతుకీడుస్తున్నారు.. జీవితం ఎంతో కాలంగా దాగుడుమూతలుగా సాగింది.. పరివర్తన 2.0తో జిల్లా యంత్రాగం మార్పు తీసుకురాగలిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న చేయూత, ఆసరా పథకాల లబ్ధితో ముందడుగు వేశారు..



ఆపరేషన్ 2.0 లో భాగంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ(ఫైల్)

మొదటి దశ	లబ్ధి
64 కుటుంబాలు	రూ. 68,70,000
రెండో దశ	లబ్ధి
20 కుటుంబాలు	రూ.22,30,000
మొత్తం	రూ.91,00,000

మద్యం, సారా తయారీదారులపై దృష్టి

- ప్రత్యామ్నాయంగా జీవనోపాధి కల్పన
- జిల్లాలో 83 కుటుంబాలకు ఉపాధి కల్పన
- ఫలించిన ఆపరేషన్ పరివర్తన 2.0
- రూ.91 లక్షలు అందించిన అధికారులు

బాపట్లటౌన్: జిల్లాలోని బాపట్ల, చీరాల, నిజాంపట్నం మండలాలు సారా, మద్యం తయారీ కేంద్రాలుగా ఉండేవి. జిల్లా యంత్రాగం తయారీదారులపై దృష్టి పెట్టింది. తొలుత ఎంత మంది ఉపాధి మార్గం ఎంచుకున్నారో గుర్తించారు. అదే విధంగా గుట్టుచప్పుడు కాకుండా ఎన్ని కేంద్రాల్లో తయారీ ఉందో గుర్తించారు. పరివర్తన 2.0 పేరుతో మార్పుకు శ్రీకారం చుట్టారు. పరివర్తన కింద మార్పు చెందిన వారికి ప్రభుత్వం తరపున చేయూతనందించారు. మొత్తం 83 కుటుంబాలు లబ్ధి పొందాయి.

అధికారుల కృషి ఫలించింది ఇలా..

జిల్లాలోని నాటుసారా తయారుచేస్తున్న గ్రామాలపై జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ప్రత్యేక దృష్టి సారించారు. సారా తయారు చేస్తున్న వ్యక్తుల్లో మార్పు తీసుకువచ్చేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ మేరకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లారు. తొలుత గ్రామాల్లో సారా వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. సారా తయారీదారులు, విక్రేతలు తీరు మార్చుకోవాలని, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూసుకోవాలని సూచించారు. మారిన వారందరికీ జిల్లా కలెక్టర్‌తో చర్చించి ప్రభుత్వ సాయంతో చిరువ్యాపారం చేసుకునేలా చర్యలు చేపట్టారు. ప్రవర్తనలో మార్పు తీసుకురావడంతో ఎస్పీ వకుల్‌జిందాల్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేసిన కృషి ఫలించింది.

కిరాణా దుకాణంతో జీవనం



గతంలో సారా వ్యాపారం చేశాను. పోలీసులు ఎప్పుడు వస్తారో... ఎప్పుడు అరెస్ట్ చేస్తారోనన్న భయంతో మనశ్శాంతి లేకుండా బతికేదానిని. నిత్యం టెన్షన్ చేసే వ్యాపారం కూడా రహస్యంగా చేయాల్సిన పరిస్థితి. ఈ విషయంలో పలుమార్లు జైలుకు కూడా వెళ్లా. జీవితంపై విరక్తి పుట్టిన సమయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ సార్లు స్పందించి నాకు రూ.లక్ష సాయం అందజేశారు. దీంతో నేను మా గ్రామంలో కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని గత జీవితానికి స్వస్తి చెప్పా.

– బోగిరి నాగలక్ష్మి, స్టువర్టుపురం

టెన్షన్ లేని జీవితం



నేను కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా గతంలో సారా వ్యాపారం చేశా. గతంలో పోలీసులు నన్ను పలుమార్లు అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు రావడం, వచ్చిన తర్వాత యథావిధిగా సారా తయారు చేసి, విక్రయిస్తుండేదానిని. బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా కలెక్టర్, ఎస్పీలు మా జీవన విధానంపై ప్రత్యేక దృష్టి సారించారు. జీవన స్థితిగతులు మెరుగుపరిచే విధంగా ఆలోచించి మాకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపారు. ప్రస్తుతం చీరల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నా.

–దేవర ఉషా, స్టువర్టుపురం

ఉపాధి కల్పనతో మార్పు



నిత్యం నాటుసారా తయారు చేస్తూ, విక్రయిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న వారి ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు జిల్లా కలెక్టర్ సహకారంతో విశేష కృషి చేస్తున్నాం. చాలా వరకు మార్పు వచ్చింది. సారా తయారీ వృత్తిని మానుకొని సమాజంలో గౌరవంగా బతకాలని సిద్ధపడిన వారికి ఇప్పటికే 83 కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ.91 లక్షల అందించి వారిని ప్రోత్సహిస్తున్నాం. ప్రవర్తనలో మార్పురాని వ్యక్తులపై పీడీ కేసులు నమోదు చేస్తున్నాం. జిల్లాను నాటుసారా రహిత జిల్లా మార్చేందుకు కృషి చేస్తున్నాం.

– వకుల్‌జిందాల్, బాపట్ల జిల్లా ఎస్పీ

భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణాలను నిర్దేశించిన కాల పరిమితిలోనే ఇంజినీర్లు పూర్తి చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన ఇరువురు ఏఈలను సస్పెండ్ చేశారు. ప్రాధాన్య భవనాల నిర్మాణాలపై పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం రాత్రి తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు అత్యంత వేగంగా, నాణ్యతతో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. రూఫ్ దశ కంటే తక్కువగా పనులు జరుగుతున్న సచివాలయాల భవనాలు 13 పెండింగ్‌లో ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. రూఫ్ దశలో-7 ఉండగా, స్లాబ్ దశకు 33 చేరాయని, తుది దశలోకి 65 చేరుకున్నాయని చెప్పారు. అమృతలూరు మండలంలో భవనాలు పూర్తయినప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి చేశారు. విచారించి తక్షణమే సంబంధిత ఏఈపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో 16 భవనాలు ఇప్పటి వరకు రూఫ్ దశలోనే ఉండడం, మరో 29 భవనాలు తుది దశకు వచ్చినప్పటికీ పూర్తి కాకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు ఆగస్టు నెల చివరిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా సూచించారు. 24 హెల్త్ క్లినిక్ భవనాలు రూఫ్ దశలో ఉండగా, మిగిలినవి ఆయా దశలో ఉండడంపై ఆరా తీశారు. చిన్నగంజాం, బల్లికురవ మండలాల ఏఈల పనితీరు సరిగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఏఈలకు సెలవులు ఇవ్వరాదని కలెక్టర్ కోరారు. నిర్మాణాలలో దశలు మారకపోతే ఇంజినీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలని మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో పీఆర్ ఎస్ఈ హరే రామకృష్ణ పాల్గొన్నారు.

స్కూల్ పరీక్షలకూ ఓఎంఆర్ షీట్లు

రోజులు మారాయి.. ప్రపంచం 'పోటీ'తో కుస్తీపడుతోంది.. ఐఐటీ కాన్సెప్ట్ అంటూ ఆకర్షిస్తున్నారు.. కొందరైతే పుట్టిన బిడ్డ నుంచి కాన్సెప్ట్ భ్రమల్లో మునిగిపోతున్నారు.. అందుకు అనుగుణంగా ధనికుల బిడ్డల ప్రణాళిక ఉంటోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగు ముందుకేసి పేదింటి బిడ్డల కోసం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రాథమిక స్థాయి నుంచే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా పరీక్షల విధానానికి రూపకల్పన చేశారు. అందులో భాగంగా ఓఎంఆర్ షీట్ల విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.

- పరీక్షల్లో ప్రయోగం
- ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో నూతన పరీక్షల విధానం
- పోటీ పరీక్షలకు సంసిద్ధతకు ఉపయోగం



ఓఎంఆర్ షీట్ పూర్తి చేస్తున్న విద్యార్థులు

బాపట్ల అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో శరవేగంగా మార్పు తీసుకొస్తోంది. ఇప్పటి వరకు మౌలిక వసతులపై దృష్టి పెట్టింది. తరువాత పరీక్ష విధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. అందులో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఓఎంఆర్ షీట్లను పరిచయం చేస్తోంది. స్కూలు అంతర్గత పరీక్షల్లో ఓఎంఆర్ పరీక్ష విధానం అమలు చేస్తోంది. పాఠశాల విద్యాశాఖ ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు నిర్వహించే పరీక్షల్లో నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు రాతపూర్వక పరీక్షలు ద్వారా విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేవారు. ఇకపై తరగతి గది ఆధారిత మూల్యాంకనం (క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్మెంట్) విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.

అంతర్గత పరీక్షల్లో ఓఎంఆర్ షీట్ల విధానం

ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే అంతర్గత పరీక్షల్లో ఓఎంఆర్ జవాబు పత్రాలు విధానాన్ని ప్రభుత్వం గత ఏడాది ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ఈ విధానం ద్వారా విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే ఓఎంఆర్ పాత్రలపై జవాబులు రాయడంలో గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా చేయవచ్చు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఎప్పటినుంచో ఈ విధానాన్ని తమ విద్యార్థులకు పరిచయం చేసింది. గత ప్రభుత్వాలు ఆ దిశగా అసలు ఆలోచన చేయలేదు. చిన్నప్పటి నుంచే ఈ విధానం అలవాటు పడితే జేఈఈ వంటి పరీక్షలను విద్యార్థులు సమర్థంగా ఎదుర్కొనే అవకాశం ఉంది.

ఇంగ్లిష్, తెలుగు మాధ్యమాలలో ప్రశ్న పత్రాలు

ప్రభుత్వ పాఠశాలలో అంతర్గతంగా నిర్వహించే ఫార్మేటివ్ సమ్మేటివ్ వంటి పరీక్షల్లో విద్యార్థులకు అందించే ప్రశ్నపత్రాలలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆయా పరీక్షల ప్రశ్నపత్రాలను తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో రూపొందించి విద్యార్థులకు అందజేస్తుంది. కాగా ఒకటో నుంచి 8వ తరగతి విద్యార్థుల కోసం ఏడాదికి మూడు సార్లు తర్వాత మూల్యాంకన(సీ బీ ఏ) పరీక్షలు నిర్వహిస్తున్నారు. 9,10 తరగతులకు మాత్రమే పాత పద్ధతిలోనే పరీక్షలు నిర్వహిస్తున్నారు.

పోటీ పరీక్షలకు సంసిద్ధత



ఓఎంఆర్ జవాబు పత్రాల ద్వారా పరీక్షలు నిర్వహించడం వలన భవిష్యత్‌లో పోటీ పరీక్ష సమర్థంగా ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉంటాడు. ప్రస్తుతం జరుగుతున్న ఫార్మేటివ్ పరీక్షల్లో ఈ విధానాన్ని అవలంబిస్తున్నాం. ఈ విధానం వల్ల పరీక్షల్లో ఓఎంఆర్ షీట్లలో పెన్సిల్‌తో దిద్దడానికి పట్టే సమయంపై పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పడుతుంది.

– పి.వి.జి.రామారావు, జిల్లా విద్యాశాఖ అధికారి బాపట్ల

విద్యా ప్రమాణాలు పెరుగుతాయి



పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న నూతన పరీక్షల విధానం వల్ల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింత పెరుగుతాయి. ఓఎంఆర్ షీట్ల నింపడంతో సందేహాలను చిన్న వయసులో నివృత్తి చేసుకుంటే భవిష్యత్‌లో ఉన్నత చదువుల్లో ఎంతో ఆత్మవిశ్వాసంతో ఆయా పరీక్షలను రాయవచ్చు.

– దండమూడి శాంతారావు, వైఎస్సార్ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

రెండు భాషల్లో ప్రశ్నపత్రాలు మంచి నిర్ణయం



అంతర్గత పరీక్షల్లో తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో ప్రశ్నపత్రాలు ఇవ్వడం మంచి నిర్ణయం. దీనివల్ల విద్యార్థులు ప్రశ్నలను సులువుగా అర్థం చేసుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఓఎంఆర్ షీట్ల ద్వారా నిర్వహించే పరీక్షలతో విద్యార్థులకు పోటీ పరీక్షలు అంటే భయందోళనలు తొలిగిపోతాయి.

– డి.ప్రసాదరావు, మండల విద్యాశాఖ అధికారి– 2

రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.213 కోట్లు

- గుంటూరు డివిజన్‌లో 16 స్టేషన్లకు నిధులు
- రేపల్లె, దొనకొండ, పిడుగురాళ్ల నూతన స్టేషన్‌ల నిర్మాణం
- ఈనెల 6న ప్రధానమంత్రితో శంకుస్థాపన
- గుంటూరు డీఆర్‌ఎం రామకృష్ణ వెల్లడి



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ, పక్కన ఏడీఆర్‌ఎం సైమన్ తదితరులు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): రైల్వే శాఖ అమృత్ భారత్ పథకంలో గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని 16 స్టేషన్ల అభివృద్ధికి రూ.212.3 కోట్ల నిధులు మంజూరు అయినట్లు గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్ ఎం.రామకృష్ణ తెలిపారు. స్థానిక పట్టాభిపురంలోని డీఆర్‌ఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 6న ప్రధాని నరేంద్ర మోదీ రైల్వే స్టేషన్ల శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. డివిజన్ పరిధిలోని రేపల్లె, దొనకొండ, పిడుగురాళ్ల నూతన స్టేషన్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. రూ.63.23 కోట్లు మంజూరు చేశారన్నారు. రేపల్లె స్టేషన్‌కు రూ. 25.6 కోట్లు, పిడుగురాళ్ల స్టేషన్‌కు రూ.19.33 కోట్లు, దొనకొండ స్టేషన్‌కు రూ.18.3 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.

మరో 13 స్టేషన్లకు..

మరో 13 స్టేషన్ల అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. గుంటూరు స్టేషన్‌కు రూ.15.8 కోట్లు, కంభం స్టేషన్‌కు రూ.11.7 కోట్లు, గిద్దలూరు రూ.11.7కోట్లు, వినుకొండ రూ.12.4 కోట్లు, మాచర్ల రూ.9.5 కోట్లు, మంగళగిరి రూ.12.6 కోట్లు, మార్కాపురం రూ.11.6 కోట్లు, నడికుడి రూ.11.3 కోట్లు, నరసరావుపేటకు రూ.11.3 కోట్లు, సత్తెనపల్లి రూ.11.3 కోట్లు, మిర్యాలగూడ రూ.9.5 కోట్లు, నల్గొండ రూ.9.5 కోట్లు, నంద్యాల రూ.10.6 కోట్లు నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. పనులు 2024 మార్చి లోగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. అనంతరం నూతన స్టేషన్‌ల ఆహ్వాన పత్రికను డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం సైమన్, శ్రీనివాస్, సీనియర్ డీపీఓ షహబాజ్ హనూర్, సీనియర్, సీనియర్ డీఈఎన్ కో ఆర్డినేషన్ అనుషా, సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్, సీనియర్ డీఈఓ ఎం.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్టీకి గండి

- వ్యాపారం లేకుండానే డీలర్ లైసెన్సులు
- ప్రభుత్వానికి రూ.కోట్లలో పన్ను ఎగవేత
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- అధికారుల తనిఖీల్లో బట్టబయలైన మోసం
- ఉన్నతాధికారులు సీరియస్
- రాష్ట్ర అధికారులకు నివేదిక



ఎస్‌జీఎస్టీ కార్యాలయం

పాత గుంటూరు: రాష్ట్ర వస్తు సేవా పన్నుల శాఖ (ఎస్‌జీఎస్టీ) గుంటూరు-2 డివిజన్ పరిధిలో అవినీతి తాండవిస్తోంది. ప్రభుత్వ ఆదాయానికి అక్రమార్కులు గండికొడుతున్నా కొందరు అధికారులు మామూళ్ల ముసుగులో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా రూ.కోట్లలో పన్ను బకాయిలు పేరుకుపోతున్నాయి. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల బ్రాడీపేట సర్కిల్ పరిధిలో ఉద్యోగిపై ఏసీబీ దాడి జరిగిన విషయం తెలిసిందే.

వినుగెత్తిన ఉన్నతాధికారులు

బ్రాడీపేట సర్కిల్‌లో అవినీతిని కట్టడి చేసే వారు కరువయ్యారు. సర్కిల్‌లో కిందిస్థాయి అధికారుల పనితీరుపై ఉన్నతాధికారులూ విసుగెత్తుతున్నారు. ఈ సర్కిల్‌కు బదిలీపై రావాలంటే ఎవరూ సాహసించడం లేదు.

కాటన్ వ్యాపారుల పంగనామం

సర్కిల్ పరిధిలో అక్రమ మార్గంలో బిల్లులు లేకుండా ఇతర ప్రాంతాలకు కాటన్ తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు వ్యాపారులు జీఎస్టీ రెగ్యులర్ డీలర్లుగా లైసెన్సులు పొంది వ్యాపారం చేయకుండానే చేస్తున్నట్లుగా నమ్మించి తమ బిల్లులను అక్రమంగా ఇతర సంస్థలకు విక్రయించి రూ. కోట్లలో లావాదేవీలు నెరుపుతున్నారు. ఎస్‌జీఎస్టీ, సీజీఎస్టీ చెల్లించకుండా పంగనామం పెడుతున్నారు. వ్యాపార సంస్థల నిర్వహణ, లావాదేవీలను పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల సర్కిల్‌లోని ఒక వ్యాపార సంస్థ జీఎస్టీ రూ. కోట్లలో ఎగవేసిన వ్యవహారం అధికారుల పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. దీంతో ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు.

బాధ్యులపై కఠిన చర్యలు

బ్రాడీపేట సర్కిల్ పరిధిలో జరిగిన అక్రమ వ్యాపారంపై నివేదిక ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది. దీనిపై కఠిన చర్యలు ఉంటాయి. అక్రమ లావాదేవీలు నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వారిపై తగిన చర్యలు తీసుకుంటాం.. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరిస్తాం. సిబ్బంది పనితీరు మార్చుకోవాల్సిందే. ఇకపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది.

– శాంతారామ్, ఎస్‌జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్, బ్రాడీపేట సర్కిల్

ఇదిగో నిదర్శనం..

రాజేంద్రనగర్‌లో ఒక కాటన్ ట్రేడర్స్ వ్యాపారి రెండేళ్ల క్రితం స్థానికంగా ఒక ఇంటిని అద్దెకు తీసుకుని దానినే వ్యాపార సంస్థగా చూపించి రెగ్యులర్ డీలర్ లైసెన్స్ పొందారు. సరుకు రవాణా లేకుండా బిల్లులు విక్రయించి ఇన్‌పుట్ ట్యాక్స్‌ను అక్రమంగా వినియోగించుకునే వెసులుబాటు ఇతర వ్యాపార సంస్థలకు కల్పించారు. ఇటువంటి లావాదేవీలు సుమారు రూ.వంద కోట్ల వరకు జరిగాయని సమాచారం. ఎస్‌జీఎస్టీ ప్రధాన కార్యాలయం తమ నెట్‌వర్క్ ద్వారా లావాదేవీలను గుర్తించి, తనిఖీ చేయాల్సిందిగా సంబంధిత బ్రాడీపేట సర్కిల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. దీంతో అధికారులు జరిపిన తనిఖీల్లో రూ. 5 కోట్ల వరకు జీఎస్టీ చెల్లించాలని నిర్ధారించారు. దీనిపై నోటీసులూ ఇచ్చారు. అయినా వ్యాపారి నుంచి స్పందన లేదు. పన్ను, పెనాల్టీ వేయాల్సిన అధికారులు కేసును నీరుగార్చినట్లు సమాచారం. ఈ విషయాన్ని గమనించిన డివిజన్ అధికారి వేరొక అధికారితో ఆ సంస్థను తనిఖీ చేయించగా అక్కడ ఎటువంటి వ్యాపార సంస్థ లేదని ఆరు నెలల క్రితమే ఆ ఇంటిని ఖాళీచేసినట్లు తేలింది. దీంతో డివిజన్ అధికారి బ్రాడీపేట సర్కిల్‌లో జరిగిన నిర్వాకంపై రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్లు సమాచారం.

సాక్షి డైరెక్టర్ పీవీకే ప్రసాద్‌కు పితృవియోగం


మాధవరావు (ఫైల్)

మంగళగిరి: సాక్షి దినపత్రిక డైరెక్టర్ పీవీకే ప్రసాద్ తండ్రి పాలడుగు మాధవరావు (92) శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరు జిల్లా మంగళగిరిలోని కొండపనేని టౌన్‌షిప్‌లోగల కుమారుని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఈయన స్వగ్రామం కృష్ణాజిల్లా ముస్తాబాద. పశ్చిమగోదావరి జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంకులో కార్యదర్శిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. మాధవరావు భార్య హైమావతి 2019లో కాలం చేశారు. ఆయనకు ఓ కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శనివారం మంగళగిరిలో పాలడుగు అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

డెల్టాకు 4522 క్యూసెక్కులు

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శుక్రవారం 4522 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 60 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1012 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 580 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 213 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 360 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 2001 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

జయసిద్ధి కోసమే రాజశ్యామల యాగం

బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ

చేబ్రోలు: రాజ శ్యామలాంబిక నామస్మరణతో పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో బజరంగ్ ఫౌండేషన్ చేపట్టిన రాజశ్యామల యాగంతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో మామిళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యాగశాల ఆవరణలో రాజశ్యామల యాగం మూడో రోజు శుక్రవారం పూర్ణాహుతి సహితంగా నిర్వహించారు. అమృతవాహిని రాజశ్యామల యాగంతో లోక కళ్యాణం జనులందరికీ జయసిద్ధి, విజయ ప్రాప్తి, యాగ పుణ్యఫలాన్ని అమ్మవారి చరిత్రను భక్తజనులకు శ్రీకాళహస్తి వేద పండితులు వివరించారు. క్షేమంకరి శుభకరి అభయ ప్రదా యిని విజయప్రదాయినిగా రాజశ్యామలాదేవి కొలువుదీరి భక్తులకు కొంగు బంగారమై లోక కల్యాణాన్ని చేకూర్చుతుందని శ్రీకాళహస్తి వేద పండితులు వివరించారు. గ్రామ దేవత మామిళ్లపల్లి పెద్దేటమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. సర్వమంగళ స్వరూపిణి రాజశ్యామలాదేవి మూర్తి మంగళప్రదంగా అద్భుతమైన రీతిలో పుష్పమాలలతో, దివ్యాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. యుగయుగాలుగా, తరతరాలుగా కొనసాగు తున్న సనాతన ధర్మానికి, ధార్మిక పరంపరకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ బజరంగ్ బృందం యాగశాల ఆవరణను అరటి పిలకలు, పుష్పమాలలతో చేసిన దివ్యాలంకరణ దేదీప్యమానమైంది. మంగళ వాయిద్యాలు నడుమ, వేద వేదమంత్రాల సహితంగా జరిగిన రాజశ్యామల యాగం మామిళ్ళపల్లి గ్రామ ప్రజలలో గొప్ప దివ్య అనుభూతిని, భక్తిపారవశ్యాన్ని నింపింది. గత మూడు రోజులుగా రాజశ్యామల యాగంలోని వివిధ దశలను, హోమాలను విశేష పూజలను బజరంగ్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ చేతులమీదుగా జరిపించా రు. లోక కల్యాణర్థం చేపట్టిన ఈ రాజశ్యామల యాగఫలాలు యావత్ ప్రజానీ కానికి సిద్ధించి, ప్రజలంతా అమ్మవారి చల్లని దీవెనలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.



రాజశ్యామల యాగం నిర్వహిస్తున్న అంబటి మురళీకృష్ణ

సీఎం వైఎస్ జగన్ పాలనకు విజయోస్తు

అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు మద్దతుగా బజరంగ్ చేపట్టిన జగన్నామ సంక్షేమ సంవత్సరంలో రాజశ్యామల యాగాన్ని నిర్వహించటం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి స్ఫూర్తిదాయక పరిపాలనలో ఈ రాష్ట్రం పురోగతి బాటలో పయనించాలని అంబటి మురళీకృష్ణ ఆకాంక్షించారు. పవిత్ర రాజశ్యామల యాగ పుణ్యఫలాన్ని అమ్మవారి చరిత్రను భక్తజనులకు శ్రీకాళహస్తి వేద పండితులు వివరించారు. యాగం సత్ఫలితాలతో జనులకు జయసిద్ధి తప్పక లభిస్తుందని కష్టాల నుంచి విముక్తి లభించి గొప్ప విజయా లను నమోదు చేయగలుగుతారన్నారు. అమ్మవారి చల్లని చూపు అమృత వాహిని ల ప్రసరించి రాజ్యంలోని ప్రతిబిడ్డ సంతోషంగా ఉండేలా ఆశీర్వదిస్తుందని తెలిపారు. అమ్మవారి దివ్య చరిత్రను భక్తులందరికీ అర్థమయ్యేలా అద్భుత రీతిలో పండితులు వివరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను పసుపు కుంకుమలను తాంబూలాన్ని భక్తులకు ప్రసాదంగా బజరంగ్ అందజేసింది.

రసవత్తరంగా ఖో-ఖో పోటీలు

ఫైనల్స్‌కు చేరుకున్న 12 జట్లు

చిలకలూరిపేటటౌన్/యడ్లపాడు: మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం సందడి నెలకొంది. ప్రాంతీయస్థాయి ఖో-ఖో పోటీలకు 471 మంది క్రీడాకారులు హాజరయ్యారు. అండర్ -14, అండర్-17, అండర్ -19 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలను నిర్వహిస్తున్నారు. గురువారం ప్రారంభమైన ఈ పోటీలు రెండో రోజు కూడా రసవత్తరంగా సాగాయి. క్రీడాకారులు ఎవరికీ వారే విజయం సాధించాలనే కసితో హోరాహోరాగా తలపడ్డారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు సైతం పోటీలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్‌లు మద్దిరాల జేఎన్‌వీ ప్రిన్సిపాల్ ఎస్.నరసింహారావు, కృష్ణా జిల్లా జేఎన్‌వీ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు విజేతల వివరాలు వెల్లడించారు.

రెండోరోజు విజేతలైన జట్లు

మూడు విభాగాల్లోనూ ఒక్కొక్క విభాగంలో బాలురు, బాలికలకు వేర్వురుగా శుక్రవారం రాత్రికి మొత్తం 12 జట్లు పోటీల్లో తలపడ్డాయి.

అండర్ -14 బాలికల విభాగంలో... వైనాడు జట్టుపై కర్ణాటక తుంకూరు జట్టు విజయం సాధించింది.

అండర్ -17 బాలుర విభాగంలో... ఏపీలోని కృష్ణా జిల్లాపై కర్నూలు జిల్లా జట్టు విజయం సాధించింది. చిత్రదుర్గపై కర్నూలు, తుంకూరుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్టు విజయం సాధించాయి.

బాలికల విభాగంలో.. వైనాడుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్టు విజయం కైవసం చేసుకుంది. **అండర్ -19 బాలికల విభాగంలో..** వైనాడుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్టు, మహబూబ్‌నగర్‌పై కర్నూల్ జట్టు, కాల్‌బర్గిపై కృష్ణాజిల్లా, చిత్రదుర్గపై తుంకూర్ జిల్లాజట్టు విజయం సాధించాయి. **బాలుర విభాగంలో...** చిత్రదుర్గపై తుంకూరు, కర్నూల్‌పై మహబూబ్‌నగర్, వైనాడుపై కృష్ణా, తుంకూరుపై మహబూబ్‌నగర్ జిల్లా జట్లు గెలుపొందాయి.


అండర్ -19 బాలికల విభాగంలో తలపడుతున్న ఏపీ కృష్ణాజిల్లా వర్సెస్ కర్ణాటక తుంకూర్ జేఎన్‌వీ విద్యార్థినులు

ఫైనల్స్‌కు చేరుకున్న జట్లు ఇవే...

అండర్ -14 బాలికల విభాగంలో... కాల్‌బర్గి వర్సెస్ తుంకూరు. బాలుర విభాగంలో.. కర్నూలు వర్సెస్ కాల్‌బర్గి, అండర్ -17 బాలికల విభాగంలో.. కృష్ణా వర్సెస్ కర్నూలు, బాలుర విభాగంలో.. కర్నూలు వర్సెస్ కాల్‌బర్గి, అండర్ -19 బాలికల విభాగంలో తుంకూరు వర్సెస్ కర్నూలు, బాలుర విభాగంలో మహబూబ్‌నగర్ వర్సెస్ కాల్‌బర్గి జట్లు తలపడనున్నాయి.

కేఎల్‌యూ పరిశోధకుడికి ఐసీఎంఆర్ అవార్డు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో పరిశోధకుడిగా పనిచేస్తు న్న ఆచార్యుడు ఆచార్యుడు డాక్టర్ ఎం.జానకిరామయ్యకు కేంద్ర సంస్థ ఐసీఎంఆర్ అవార్డు లభించింది. వర్సిటీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పరిశోధన, అభివృద్ధి విభాగ్ డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్ మాట్లాడుతూ భారతదేశం ప్రతినిధిగా అమెరికాలోని హోస్టన్ నగరంలో మెథడిస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో పరిశోధన కోసం పంపినట్లు తెలిపారు. మొత్తం 25 విద్యా, వైద్య పరిశోధనా సంస్థలకు ఈ అవకాశం కల్పించగా అందులో కేఎల్‌యూ ఎంపిక కావడం హర్షణీయమన్నారు. నగదు అవార్డును అందజేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. డాక్టర్ జానకి రామయ్యను కేఎల్‌యూ చైర్మన్ కోనేరు సత్యానారాయణ, ప్రొ చాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాధరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పరిశోధనా, అభివృద్ధి డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్ అభినందించారు.

సురక్షిత వాహనం తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్

జిల్లాలోని 11 వాహనాల ద్వారా 8476 మందికి సేవలు



నరసరావుపేట: జిల్లాలోని 11 తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్ సర్వీసుల ద్వారా గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జూలై నాటికి 8476 మంది బాలింతలను సురక్షితంగా వారి ఇళ్లకు తరలించినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.శోభారాణి వెల్లడించారు. పల్నాడు రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారన్నారు. ఈ సేవలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 500 నూతన వాహనాలు సమకూర్చగా, అందులో జిల్లాకి 11 వాహనాలను కేటాయించారన్నారు. వీటి ద్వారా హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్ (హెచ్‌ఆర్‌పీడబ్లు) సివియర్ ఎనిమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ (ఎస్‌ఎపీడబ్లు) వారిని ఇంటి వద్ద నుంచి ఆసుపత్రికి తీసుకువచ్చి, బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ (రక్త మార్పిడి) అయిన తర్వాత ఇంటికి చేర్చటం జరుగుతుందన్నారు. సురక్షితమైన ఆరోగ్యవంతమైన ప్రసవం జరగటానికి ఇంటి వద్ద నుంచి ఆసుపత్రికి కూడా ఉచితంగా తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ రవాణా సౌకర్యం అందిస్తున్నామన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విస్తృతంగా క్షేత్రస్థాయిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు అందరికీ తెలియపర్చాలన్నారు. హెచ్‌ఆర్‌పీడబ్లు, ఎస్‌ఏపీడబ్లు మహిళలు ఎవరైతే ఉన్నారో వారికి రవాణా సదుపాయం కోసం ఇంటి వద్ద నుంచి ఆసుపత్రికి, ఆస్పత్రి నుంచి ప్రసవం అనంతరం ఇంటిదగ్గరకి రావటానికి డాక్టర్ వైఎస్సార్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఈ విధంగా ప్రజలందరూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎండీహెచ్‌వో డాక్టర్ జి.శోభారాణి కోరారు.

భర్త మీద కోపంతో భార్య ...

- మనమడుని తీసుకెళ్లిన వైనం
- కేసును ఛేదించిన పోలీసులు

ఇంకొల్లు (చినగంజాం): అదృశ్యమైన మహిళ, బాలుడు కేసును గంటల వ్యవధిలో పోలీసులు ఛేదించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఎస్‌కే నాయబ్ రసూల్ అందించిన వివరాలు.. మండలంలోని ఇడుపులపాడు గ్రామానికి చెందిన బండారు ప్రభాకరరావు భార్య అక్కమ్మ, ఐదేళ్ల చిన్న మనమడు దీవెన్ కుమార్‌ని తీసుకుని ఈనెల 2వ తేదీ ఎటో వెళ్లిపోయింది. అదృశ్యమైన మహిళ, బాలుడి ఆచూకీ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో వారు హైదరాబాద్‌కు వెళ్లినట్లు గుర్తించారు. పోలీసులు అక్కడకు చేరుకొని 3వ తేదీ సాయంత్రం వారిని క్షేమంగా పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. పోలీసులు బండారు అక్కమ్మను విచారించగా పెద్ద కుమారుడికి ముగ్గురు మగ పిల్లలు సంతానం. వారిలో చివరి వాడైన ఐదేళ్ల దీవెన్‌కుమార్‌ను తమ వద్ద పెంచుతున్నామని చెప్పింది. అక్కమ్మ భర్త మద్యానికి అలవాటుపడి ఆమెను వేధిస్తుండేవాడు. భర్తపై విరక్తితో ఇంట్లో నుంచి వెళ్లిపోతున్న సమయంలో మనవడు దీవెన్ కుమార్ ఆమె వెంటపడ్డాడు. ఏడుస్తుండటంతో పిల్లవాడిని కూడా తీసుకొని హైదరాబాద్ వెళ్లింది. అనంతరం బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించి, అక్కమ్మకు ఆమె భర్తకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి గంటల వ్యవధిలోనే అక్కమ్మను, ఆమె మనమడు ఆచూకీ కనుగొని తీసుకుని వచ్చిన పోలీసులను ఎస్పీ జిందాల్ అభినందించారు.



అదృశ్యమైన మహిళ, బాలుడుతో ఎస్‌ఐ నాయబ్ రసూల్

పెండ్లి పిలుపులకు వెళ్తూ మృత్యుఒడిలోకి..

నార్కెట్‌పల్లి– మేదరమెట్ల నామ్ రహదారిపై ప్రమాదం



బల్లికురవ: అన్న కుమారుడి వివాహానికి బంధువులను పిలిచేందుకు బైకుపై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొనటంతో ఓ వ్యక్తి చనిపోయాడు. ఈ ఘటన శుక్రవారం నార్కెట్‌పల్లి– మేదరమెట్ల నామ్ రహదారిలోని బల్లికురవ మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు పంచాయతీలోని సుజాతనగర్ కాలనీ వద్ద చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. గుంటూరు జిల్లా వెంగళాయపాలేనికి చెందిన షేక్ రస్ హుసేన్(43) అన్న కుమారుడైన బాజీ వివాహ పిలుపులకు మరో అన్న కుమారుడు షేక్ ముజావర్ ఖాసీం సైదాను వెంట తీసుకుని బైకుపై మేదరమెట్ల వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు, బైకును ఢీ కొట్టింది. ప్రమాదంలో బైకు నడుపుతున్న హుసేన్ గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. చికిత్స అందేలోగా హుసేన్ చనిపోయాడు. ఖాసీం సైదా ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ ఏఎస్‌ఐ బండి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వైఎస్సార్ లైఫ్‌టైం అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

బాపట్ల అర్బన్: వైఎస్సార్ లైఫ్‌టైం అవార్డు–2023 కోసం ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె.పాల్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళలు, సామాజిక, సేవ, సైన్స్, ఇంజినీరింగ్, వ్యాపారం, వైద్యం, విద్య, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీసెస్, క్రీడలు ఇతర రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినవారు, స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవలు చేసినవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. తమ ప్రతిభను ఒక పేజీలో క్లుప్తంగా తెలియజేస్తూ ఈనెల 20వ తేదీ లోపు ఇన్‌సెంటివ్ స్కీమ్స్–జీమెయిల్.కామ్, సైకొపొలిటికల్‌యాప్.జీవోవీ.ఇన్‌కు పంపించాలని సూచించారు.